

అక్షర ఆంధ్రా ఉల్లాస్ లక్ష్య సాధనకు ప్రణాళిక

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

అక్షర ఆంధ్రా ఉల్లాస్ కన్వెర్జెన్స్ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్ఒ టి. సీతారామమూర్తి శనివారం పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధ్యక్షత వహించి, వివిధ శాఖల సమన్వయంతో నిరక్షరాస్యత నిర్మూలనపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో నాలుగు దశల్లో 2,45,752 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే లక్ష్యాన్ని నిర్దేశించారు. మొదటి దశలో 79,528 మందిని టార్గెట్‌గా పెట్టగా, అందులో సర్ఫ్ ద్వారా 40,000 మంది, మెప్మా ద్వారా 20,000 మంది, ఎన్ఆర్ఇజిఎస్ పురుష శ్రామికుల నుంచి 19,528 మందిని ఎంపిక చేయాలని నిర్ణయించారు. డేటా సేకరణ, మ్యాచింగ్, బ్యాచింగ్ ప్రక్రియలు పూర్తయిన తరువాత ఆగస్టు 7వ తేదీ నుంచి తరగతులు ప్రారంభించాల్సిందిగా అధికారులకు సూచించారు.

హౌసింగ్ బిల్లుల కోసం నిరీక్షణ

- లక్ష్యంలో 51 శాతానికే పరిమితం
- శ్రావణమాసానికి లక్ష్యం 10,794
- పూర్తయినవి కేవలం 5558

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ప్రభుత్వం కేటాయించిన కాలనీల్లో ఇళ్ల నిర్మాణం నత్తనడకన సాగుతున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పేదల గహాలపై కక్ష గట్టింది. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే గృహ లబ్ధిదారులపై హుకుం జారీ చేసింది. తక్షణమే ఇళ్లు కట్టుకుంటారా.. లేదా.. రద్దు చేయమంటారా.. అంటూ జారీ చేసిన హెచ్చరిక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పేదలపై పిడుగులాగా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదైనా పేదలకు ఒక్కగృహం కూడా మంజూరు చేయలేదు. పాత గృహాలకూ బిల్లులు మంజూరు కావడం లేదు. జిల్లావ్యాప్తంగా గత ప్రభుత్వం 429 లే ఔట్లను పేదలకు కేటాయించింది. ఒకవైపు పెరిగిన ఇంటి నిర్మాణ సామగ్రి ధరలు, మరో వైపు ప్రభుత్వ ప్రోత్సాహం కొరవడడంతో తాజాగా ఎక్కడి నిర్మాణాలు అక్కడే నిలిచిపోయాయి. జులైలో 1,0794 గృహాల నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులు లక్ష్యం తీసుకోగా 5,558 నిర్మాణాలు మాత్రమే పూర్తయ్యాయి. వివిధ దశలలో 5,236 ఇళ్లు నిలిచిపోయాయని అధికారుల గణాంకాలే చెబుతున్నాయి.

అధికారంలోకి వస్తే 2014 నుంచి 2019 వరకు కట్టిన గృహాలకు కూడా బిల్లులు తెస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల సమయంలో ప్రకటించారు. కానీ అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ఒక్క రూపాయి మంజూరు చేయలేదు. దీంతో లబ్ధిదారులంతా బిల్లుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం అందకపోవడం, సిమెంట్, ఇటుక, ఇసుక, ఇనుము ధరలు పెరగడంతో లబ్ధిదారులు నిర్మాణాలకు వెనుకడుగు వేస్తున్నారు. అయితే గృహ నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలని ప్రభుత్వ గృహ నిర్మాణ శాఖాధికారులపై ఒత్తిడి తెస్తోంది. క్షేత్రస్థాయిలో లబ్ధిదారుల నుంచి స్పందన లేకపోవడంతో అధికారులు, తలలు పట్టుకుం టున్నారు. జిల్లాలో వెలుగుబంద, తొర్రేడు, కొవ్వూరు, నిడదవోలు తదితర ప్రాంతాల్లో గృహ నిర్మాణాలు మందగించాయి. శ్రావణ మాసానికి గృహ ప్రవేశాలు చేయించాలని, ప్రభుత్వం గృహ నిర్మాణశాఖ అధికారులపై కత్తి పెట్టింది. దీంతో ప్రతిరోజూ లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఇల్లు కట్టుకోమని పోరు పెడుతుంటే డబ్బులెవరిస్తారంటూ లబ్ధిదారులు ఎదురు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు సిఎం చంద్రబాబు ప్రకటనతో 2014 నుంచి 2019 మధ్య ఇళ్లు కట్టుకున్నవారు కూడా బిల్లుల కోసం ఎదురుచూస్తున్నారు.

రాజమహేంద్రవరం రూరల్‌లోని తొర్రేడులో అసంపూర్తిగా ఉన్న హౌసింగ్ కాలనీ

కాలనీల్లో సమస్యలు తిష్ట

మరో వైపు కాలనీల్లో సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. ఆర్థిక ఇబ్బందులను తట్టుకుని ఇళ్ల నిర్మాణం పూర్తి చేసిన వారు కాలనీల్లో కాపురాలకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. అత్యధిక కాలనీలకు ఇప్పటికీ రహదారులు వేయలేదు. విద్యుత్ కనెక్షన్‌లు, తాగునీటి కుళాయిలకు చేతి చమురు వదిలించుకోక తప్పడం లేదు. ఇంటినిర్మాణ బిల్లుల కోసం క్షేత్రస్థాయి సిబ్బంది అక్రమ వసూళ్లతో లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారు. మరోవైపు వీధిలైట్లు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయలేదు. మరోవైపు దొంగల బెడద వెంటాడుతోంది. ఈ నేపథ్యంలో అప్పు చేసి ఇళు పూర్తి చేసిన వారు ఆ ఇళ్లలో ఉండలేక పట్టణాల్లో అద్దెలు చెల్లించలేక అవస్థలు పడుతున్నారు. మరికొందరు అధిక వడ్డీలకు తెచ్చి ఇళ్లు పూర్తి చేసిన వారు అప్పుల బాధలను తప్పించుకోలేక ప్రైవేట్ బ్యాంకులలో తనఖాలు పెడుతున్నారు. దీంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. గత ప్రభుత్వం ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షల నగదుతో పాటు ఇంకా అవసరమైతే బ్యాంకు ద్వారా ఆర్థిక సాయం అందించింది. తాజాగా కూటమి ప్రభుత్వం ప్రకటించిన రూ.50 వేలు సాయం సైతం అందని ద్రాక్షలా మారింది.

అక్రమ వసూళ్లకు పాల్పడితే చర్యలు

గృహ నిర్మాణ బిల్లుల ఎప్పటికపుడు మంజూరు చేస్తున్నాము. బిల్లుల మంజూరుకు ఎవరైనా నగదు డిమాండ్ చేస్తే లబ్ధిదారులు ఫిర్యాదు చేయాలని కోరుతున్నాం. అటువంటి సిబ్బందిపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాం. కాలనీల్లో కనీస సౌకర్యాలైన రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు తయారు చేసి పంపించాం. ఒంటరి మహిళలు, నిరుపేదలు ఇలా కేటగిరీల వారీగా జాబితా తయారు చేసి ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించకపోవటానికి కారణాలను విశ్లేషిస్తున్నాం.

- ఎస్.భాస్కర్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్.

కాలనీల్లో కనీస సౌకర్యాలు లేవు

అప్పు చేసి గత నెలలోనే ఇళ్లు పూర్తిచేశాము. మూడేళ్ల క్రితం స్థలం కేటాయించారు. పునాదుల వరకూ నిర్మించాము. ఇంటి నిర్మాణం పూర్తి చేయాలని లేనిపక్షంలో రద్దు చేస్తామని ఈ ఏడా ప్రారంభంలో చెప్పటంతో ఆందోళనకు గురయ్యాను. సుమారు రూ.5 లక్షలు అప్పుచేసి వెచ్చించి ఇళ్లు నిర్మించాను. ఈ నెలలోనే గృహ ప్రవేశం చేశాము. కాలనీలో రోడ్లు, వీధిలైట్లు లేవు. దీంతో కాపురం ఉండలేని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం స్పందించి త్వరితగతిన కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలి.

- జి.లక్ష్మి, తొర్రేడు, ప్రభుత్వ కాలనీ.

ఎరువుల సరఫరా పంపిణీపై నిఘా ఉండాలి

ప్రజాశక్తి-రాజానగరం

రైతులకు ఎరువుల పంపిణీ వ్యవస్థలో పారదర్శక ఉండాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. మండలంలోని తోకాడ, భూపాలపట్నం సహకార సంఘాల ఎరువుల గిడ్డంగులను జిల్లా కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి ఒక ఎకరానికి ఎన్ని బస్తాలు యూరియా అవసరం ఉంటుందని రైతులను అడిగారు. ప్రభుత్వం 50 శాతం, ప్రైవేటుగా 50 శాతం పంపిణీ చేస్తారన్నారు. ఎరువులు దుర్వినియోగం నివారణకు రెవెన్యూ, వ్యవసాయ, హార్టికల్చర్, సహకార శాఖల అధికారులు బృందాలు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. కత్రిమ కొరత సృష్టించే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా సహకార అధికారి ఎం.వెంకటరమణ, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ డి.ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల గిడ్డంగిని తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ ప్రశాంతి

సైబర్ నేరాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

విద్యార్థులకు సైబర్ నేరాల నివారణ, శక్తి యాప్‌పై శనివారం సైబర్ పోలీసులు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయని, టెక్నాలజీని వాడుకొని నేరగాళ్లు డబ్బులు దోచుకుంటున్నారని తెలిపారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాంలో అపరిచితులతో చాటింగ్ చేయవద్దని, ఇతర యాప్‌లు, లింకులు, ఈ మెయిల్స్‌తో హ్యాకర్లు మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. అనవసర లింక్‌లను, అప్లికేషన్లను క్లిక్ చేయడంతో కలిగే అనర్థాలు గురించి వివరించారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు డయల్ చేయాలని లేదా www.cyber-crime.gov.in వెబ్‌సైట్లో ఫిర్యాదు చేయాలన్నారు.

నేడు లెక్చరర్ పోస్టుల పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

లెక్చరర్ పోస్టుల భర్తీకి శనివారం నిర్వహించనున్న పరీక్షలకు అన్ని ఏర్పాట్లూ చేసినట్లు జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో శుక్రవారం సంబంధిత శాఖల అధికారులతో పరీక్షల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ఈ పరీక్షను రెండు షిఫ్టుల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. మొత్తం 759 అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్, తగిన గుర్తింపుపత్రాలతో పరీక్షకు కనీసం 45 నిమిషాల ముందే హాజరవ్వాలని సూచించారు. పరీక్షల పర్యవేక్షణ, శాంతిభద్రతల నిర్వహణ కోసం అధికారులకు సూచనలు చేశారు. ఈ సమావేశంలో డిఆర్ఒ టి.సీతారామ్మూర్తి, ఆర్‌డిఒ ఆర్.కృష్ణనాయక్, ఎపిపిఎస్‌సి అధికారి ఎం.జగదీష్, మెడికల్ అధికారి టి.శ్రీనివాస్, అర్బన్ తహశీల్దారు పి హెచ్‌జిఆర్.పాపారావు, స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పివిఎన్.స్వామి, ఎస్‌వి.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జెసి చిన్నరాముడు

అంగన్‌వాడీలతో చిన్నారులకు ఉజ్వల భవిత

ప్రజాశక్తి-కడియం

అంగన్‌వాడీ కేంద్రాలు గ్రామాల్లో చిన్నారుల ఉజ్వల భవితకు నిలయాలని నిలిచాయని దుళ్ల సర్పంచ్ కొండపల్లి పట్టియ్య, మాజీ సర్పంచ్ గుర్రపు కొండయ్య అన్నారు. దుళ్ల, వీరవరం, దామిరెడ్డిపల్లిలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నున్నా నాగ జయలక్ష్మి ఆధ్వర్యంలో తొమ్మిది అంగన్‌వాడీ కేంద్రాలకు ఎల్ఇడి టివిలు, వాటర్ ప్యూరిఫయర్లు, పిపి1, పిపి2 పుస్తకాలు, ఆట పరికరాలను శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండయ్య మాస్టారు మాట్లాడుతూ ఈ కేంద్రాల్లో పౌష్టికాహారం, విజ్ఞాన బోధనతో పాటు పిల్లలు ఆరోగ్యంగా ఉండేలా వ్యాయామ, ఆట వస్తువులను కూటమి ప్రభుత్వం సమకూర్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తోకల శ్రీనివాస్, టిడిపి నాయకుడు ముమ్మిడిదేవి నాగేశ్వరావు రావు, బూడిద బ్రహ్మం పాల్గొన్నారు.

నాలుగో రోజుకు మున్సిపల్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి -కొవ్వూరు

మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల రాష్ట్రవ్యాప్త సమ్మె కొవ్వూరులో నాలుగో రోజు కొనసాగింది. మున్సిపల్ కార్యాలయం నుంచి మెరక వీధి అంబేద్కర్ విగ్రహం వరకూ ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎం.సుందర బాబు మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, గత సమ్మె కాలపు ఒప్పందాలకు జిఒలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమ్మెకు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జువ్వల రాంబాబు, పౌరహక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నంబూరు శ్రీమన్నారాయణ, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు పాతకోకల నాగేశ్వరరావు మద్దతు తెలిపారు. భూపతి రవీంద్ర, గోదారి వాసు, కల్యాణ్ రాజేష్, అల్లం వాణి పాల్గొన్నారు.

హైవేపై బురద తొలగించాలి

ప్రజాశక్తి-గోపాలపురం

మండలంలోని వెదుళ్ళకుంట-యాదవోలు మార్గం మధ్యలో గ్రీన్ ఫీల్డ్ హైవే ఫ్లయ్ ఓవర్ నిర్మాణం చేపడుతున్నారు. ఈ నిర్మాణం వద్ద కురుస్తున్న వర్షాలకు అధ్వానంగా తయారవడంతో రోడ్డు ప్రమాదకరంగా ఉందని టిడిపి సీనియర్ నాయకులు యంట్రప్రగడ మంగారావు తెలిపారు. మండలంలోని వెదుళ్ళకుంట-దేవరపల్లి మండల పరిధిలోని యాదవోలుకు మధ్యలో గ్రీన్ ఫీల్డ్ హైవే నూతన నిర్మాణ పనులు సాగుతున్నాయి. ఈ ఫ్లయ్ ఓవర్ వద్ద వర్షాలకు రోడ్డు బురదగా ఏర్పడి అద్వానంగా మారిందని తెలిపారు. వావహనదారులు, రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు.

కార్టూ'నిజం'



స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా కాంగ్రెస్ నిరసన

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లులో స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ కొవ్వూరు నియోజకవర్గ కో ఆర్డినేటర్ మహమ్మద్ ఫిసుల్లా బేగ్ ఆధ్వర్యంలో శనివారం నిరాహార దీక్ష నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ టికె.విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కేవలం కార్పొరేట్ దిగ్గజం అదానీకి ప్రజల సొమ్ము దోచిపెట్టడానికి ఈ స్మార్ట్ మీటర్ల ప్రక్రియ కొనసాగుతోందన్నారు. టిడిపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లు పెడితే ధ్వంసం చేయండని ప్రగల్బాలు పలికి, ఇప్పుడు అధికారంలో రాగానే స్మార్ట్ మీటర్లకు వత్తాసు పలకడం కూటమి ప్రభుత్వం కార్పొరేట్ దిగ్గజాలకు దాసోహం అనడమే అన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ రఫీయుల్లా బేగ్, కాకర్ల శ్రీహరిబాబు, రాష్ట్ర కార్యదర్శి చిన్నం మురళీకృష్ణ, సాక పుల్లారావు, పి.ప్రభాకర్ చౌదరి పాల్గొన్నారు.

నిరసన చేపట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

కొవ్వూరులో 'సుపరిపాలన తొలి అడుగు'

ప్రజాశక్తి -కొవ్వూరు

ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుని వాటికి పరిష్కార మార్గాలు చూపించడం ద్వారా ప్రజలకు అండదండగా ఉండాలని ఉద్దేశంతోనే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం చేపట్టినట్లు ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. కొవ్వూరు పురపాలక సంఘంలో 18వ వార్డు, చిడిపి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి ఆ సమస్యలకు పరిష్కార మార్గాలను చూపించాలని ఆదేశించారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని కోరారు. కంఠమని రామకృష్ణ, ఎంపిపి కాకర్ల నారాయుడు, సర్పంచ్ పాలడుగుల లక్ష్మణరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ సూరపనేని చిన్నిపాల్గొన్నారు.

రేషన్ పంపిణీ విధానంపై డిఎస్ఒ ఆరా

ప్రజాశక్తి -కొవ్వూరు

జిల్లా సివిల్ సప్లై అధికారి వి.పార్వతి కొవ్వూరులోని క్రిస్టియన్ పేట, ఐ.పంగిడి గ్రామాల్లో శనివారం పర్యటించారు. అక్కడ ప్రజలను రేషన్ బియ్యం పంపిణీపై ఆరా తీశారు. రేషన్ బియ్యం ఆరోగ్యకరమని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చౌక దుకాణాల ద్వారా సరుకుల సరఫరా విధానం సక్రమంగా అందిస్తున్నారా లేదా అన్న అంశాలపై లబ్ధిదారులను ఆరా తీశారు. 60 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఇంటికి రేషన్ సక్రమంగా అందుతుందో, లేదో విచారించి అధికారులకు తగు సూచనలు చేశారు. గ్యాస్ డెలివరీ బాయ్స్ బిల్లుపై అధిక మొత్తం ఇవ్వవద్దని, బిల్లుకు సరిపడా డబ్బులు చెల్లించాలని సూచించారు. సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దారు ఎం.సునీత పాల్గొన్నారు.

మునికూడలిలో రీ సర్వే గ్రామసభ

ప్రజాశక్తి-సీతానగరం

మండలంలోని మునికూడలిలో రీ సర్వే ప్రక్రియ వేగవంతంగా సాగుతోంది. రీ సర్వేలో భాగంగా గ్రౌండ్ ట్రూతింగ్ పనులు పూర్తవడంతో శనివారం మునికూడలి గ్రామ పంచాయతీ కార్యాలయంలో తహశీల్దారు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఈ గ్రామసభకు మునికూడలి గ్రామానికి చెందిన రైతులందరూ హాజరయ్యారు. రీ-సర్వే వివరాలను రైతులకు వివరించారు. గ్రామసభ అనంతరం మునికూడలిలో వ్యవసాయ భూములు గల రైతులకు 9(2) నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసుల ద్వారా రైతులు తమ భూములకు సంబంధించిన వివరాలను సరి చూసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఈ చర్యలు రీ-సర్వే ప్రక్రియను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా పూర్తి చేయడానికి దోహదపడుతుందని అధికారులు తెలిపారు.

అంబేద్కర్ చౌక్‌గా పేరు పెట్టాలని వినతి

ప్రజాశక్తి-నిడదవోలు

నిడదవోలు వీక్లీ మార్కెట్లో ఉన్న డాక్టర్ అంబేద్కర్ విగ్రహం ప్రాంతానికి అంబేద్కర్ చౌక్‌గా పేరు పెట్టాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వల రాంబాబు రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్‌కు శనివారం వినతిపత్రం అందించారు. ఈ విషయమై స్పందించిన మంత్రి మాట్లాడుతూ త్వరలోనే రాజ్యాంగ నిర్మాత పేరు మీద అంబేద్కర్ సర్కిల్ ఏర్పాటు చేసి, అంబేద్కర్ చౌక్‌గా మారుస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రికి దుర్గేష్, మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణకు రాంబాబు ధన్యవాదాలు తెలిపారు.

మంత్రికి వినతిపత్రం అందిస్తున్న జువ్వల రాంబాబు

చాగల్లులో 1,250 ఎకరాల మునక

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లు మండలంలో శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి దారవరం, చంద్రవరం, చాగల్లు, నెలటూరు, నందిగపాడు గ్రామాల్లో పల్లపు ప్రాంతాలు, వరి చేలు మునిగినట్టు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. నాలుగైదు రోజుల్లో మురుగు నీరు లాగితే వరి పంటకు నష్టం ఉండదని రైతులు తెలిపారు.

వైద్య సిబ్బందికి ఆర్‌పిఎస్‌కె శిక్షణ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

రాష్ట్రీయబాల స్వాస్థ కార్యక్రమంలో భాగంగా జిల్లావ్యాప్తంగా పాఠశాలల విద్యార్థులు, అంగన్‌వాడీ పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్టు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు తెలిపారు. దీనిలో భాగంగా జిల్లా స్థాయిలో ఉన్న మెడికల్ ఆఫీసర్లు, ఎఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలకు డాక్టర్ ఇంద్రజ ఆధ్వర్యాన శిక్షణ ఇచ్చినట్టు తెలిపరాఉ. ఈ ఏడాది మరింత పటిష్టంగా ఈ స్క్రీనింగ్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి విద్యార్థి వివరాలను హెల్త్ కార్డులో నమోదు చేసి, వారి అనారోగ్య సమస్యలకు అవసరమైన చికిత్సలను అందించనున్నారని తెలిపారు. పుట్టకతో వచ్చే శారీరక మానసిక లోపాలను గుర్తించి వారికి సరైన వైద్య సేవలను అందిస్తామని తెలిపారు.

జన సైనికుని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-పెరవలి

కానూరు అగ్రహారంలో బ్లడ్ క్యాన్సర్‌తో ఇటీవల మృతి చెందిన జనసేన కార్యకర్త మెల్ల రాజు కుటుంబాన్ని మంత్రి దుర్గేష్ శనివారం పరామర్శించారు. రాజు కుటుంబానికి జనసేన కుటుంబం అండగా నిలవాలనే సంకల్పంతో జనసైనికులు సేకరించిన రూ.లక్ష చెక్కును వారి కుటుంబ సభ్యులకు ఆయన అందజేశారు. విరాళాలు సేకరించిన దాసం మాణిక్యం, దాసం సుబ్రహ్మణ్యం, సదా వెంకటేష్‌ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పిప్పర రవికుమార్, తులా చినబాబు, సంగీత నాగు, నందిప చక్రవర్తి, కోలా సీతయ్య, హనుమంతు నాగదొర, హరిదాసు సుబ్బారావు, ఆంద్రోతు మణికంఠ, సంగీత శ్రీను, ఎరుబండి సతీష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ అబద్దపు హామీలను వివరించాలి

ప్రజాశక్తి-గోపాలపురం

కూటమి ప్రభుత్వం అబద్ధపు హామీలను, అన్యాయాలను ప్రజలకు వివరించి, వచ్చే ఎన్నికల్లో వైఎస్.జగన్‌ను ముఖ్యమంత్రిని చేయాలని మాజీ హోమ్ మంత్రి తానేటి వనిత పిలుపునిచ్చారు. శనివారం వెలగా శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ, మోసం గ్యారంటీ కార్యక్రమంలో వనిత పాల్గొని మాట్లాడారు. 2024లో ప్రజలు చంద్రబాబు హామీలను నమ్మి మోసపోయారని, అందువల్లే వైసిపి పోడిపోయిందని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి చంద్రబాబు మోసాలను వివరించాలని పిలుపు ఇచ్చారు.

శ్రీవిజేతలో ఆషాడం గోరింటాకు

ప్రజాశక్తి- తాళ్లపూడి

ఆచారం చాటున దాగివున్న అనేక ఆసక్తికర ఆరోగ్యమైన విషయాలను తమ పాఠశాల విద్యార్థులకు తెలియజేస్తున్నామని తాళ్లపూడిలోని విజేత హైస్కూల్ హెచ్ఎం జొన్నకూటి ప్రమోద్ కుమార్ తెలిపారు. ప్రతి మహిళ చిన్నతనం నుండి ఎంతో ఆసక్తిగా చేతులకు పెట్టుకునే గోరింటాకు ఆవశ్యకత, దాని వల్ల కలిగే ఆరోగ్య అంశాలను విద్యార్థులకు తెలియజేస్తూ శ్రీవిజేత పాఠశాలలో శనివారం ఆషాడం గోరింటాకు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కరుణ, కరిష్మా, గంగారత్నం, సలోమి, సాయిలత, మేరీ కిరణ్మయి పాల్గొన్నారు.

ఉత్సాహంగా స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర

స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లావ్యాప్తంగా ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించారు. పలువురు ప్రజాప్రతినిధులు ఈ ర్యాలీల్లో పాల్గొన్నారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

పెరవలి మండలం కానూరులో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడమే ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకి పెట్టుబడి అని, ప్లాస్టిక్ నిషేధం అందరి బాధ్యత - వాటి స్థానంలో గుడ్డ సంచులను వినియోగించాలని సూచించారు. ఇంట్లోని చెత్తా చెదారాన్ని బయట వేసే క్రమంలో భూమిలో కరగని ప్లాస్టిక్‌ను వేరు చేయాలని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భావన మధు పూర్ణ చంద్, డిఎల్‌పిఒ వై.అమ్మాజీ, ఎంపిడిఒ కె.ఉమా రాజ్యలక్ష్మి పద్మజ, తహశీల్దారు కె.నిరంజన్, సిడిపిఒ ఎం.ఆశారోహిణి, పిప్పర రవి కుమార్, వాకలపూడి వీర్రాజు, ముళ్ళపూడి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

గోపాలపురం మండలంలోని 18 గ్రామ పంచాయతీల్లో ప్లాస్టిక్ నిషేధించాలంటూ అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఎంపిడిఒ జి.రాజమనోహర్, పంచాయతీ కార్యదర్శులు , సచివాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కడియం వేమగిరి పంచాయతీవద్ద నిర్వహించిన గ్రామ సభలో డిపిఒ శాంతామణి మాట్లాడారు. వేమగిరి జంక్షన్ వరకు విద్యార్థులు, ఉపాధ్యాయులుతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఎంపిడిఒ కె.రమేష్, ఎన్.శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రూప్‌చంద్ పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం ప్లాస్టిక్ కాలుష్యాన్ని నిర్మూలించడానికి ప్రజలంతా కలిసి రావాలని కలెక్టర్ పి.ప్రశాంతి పిలుపునిచ్చారు. వై.జంక్షన్‌లో ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. మున్సిపల్ అదనపు కమిషనర్ ఆర్‌వి.రామలింగేశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.

బిక్కవోలులో ర్యాలీ నిర్వహించారు. ఎంపిడిఒ వి.శ్రీనివాసు, తహశీల్దారు బిఎస్‌వివి.కృష్ణ, ఎఒ విఎన్.ప్రసాద్, ఎన్.జాన్ మిల్టన్, సర్పంచ్ సరెళ్ల సుమలత పాల్గొన్నారు.

ఉండ్రాజవరం చివటంలో తహశీల్దారు పిఎన్‌డి.ప్రసాద్, ఎంపిడిఒ వివివిఎస్ రామారావు, ఆంజనేయ శర్మ, ఎంపిటిసి వివి.సత్యనారాయణ, దమ్మెన్ను సర్పంచ్ గురజర్ల వీర వెంకట సత్యనారాయణ పాల్గొన్నారు.

రాజమహేంద్రవరంలో జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ ప్రశాంతి

పెరవలిలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్

తాళ్లపూడి అన్నదేవరపేటలో కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఎంపిడిఒ వేణుగోపాల్ రెడ్డి, విద్యార్థులు, అంగన్‌వాడీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

చాగల్లు మండల పరిధిలో 13 గ్రామపంచాయతీలలో, గ్రామ సర్పంచులు అధ్యక్షతన కార్యక్రమాలు నిర్వహించినట్టు డిప్యూటీ ఎంపిడిఒ ఆర్.శ్రావణ్ కుమార్ తెలిపారు. ఎఎంసి చైర్మన్ నాదెల శ్రీరామ్ చౌదరి, ఆళ్ల హరిబాబు, ఎంపిడిఒ ఆర్.శ్రీదేవి పాల్గొన్నారు.

నిడదవోలు బస్ స్టాండ్ నుండి మార్కెట్ వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరనం మానవహారం ఏర్పాటు చేశారు.

గోకవరం సిహెచ్‌సిలో ప్రధాన వైద్యాధికారి రామలక్ష్మి ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు అల్లాడ అరుణ, రాయవరపు శ్రీనివాసరావు, పిట్టా అరుణ్, పులపర్తి బుజ్జి పాల్గొన్నారు.

ఆంధ్రా పేపర్ మిల్ చుట్టూ రాజకీయం

రాజమహేంద్రవరం నగరంలో ఆంధ్రా పేపర్‌మిల్ కార్మికుల, సమస్యలు వారి ఉద్యమాలకు కేంద్రంగా మారింది. నగర రాజకీయ దిశ, వాదనలు, ఆరోపణలు అన్నీ ఇప్పుడు ఈ అంశం చుట్టూనే తిరుగుతున్నాయి.

ఆంధ్రా పేపర్ మిల్ కార్మికుల సమస్యలు

ఆంధ్రా ఆంధ్ర పేపర్ లిమిటెడ్ పరిశ్రమను 2018లో ఇంటర్నేషనల్ పేపర్ నుండి వెస్ట్ కోస్ట్ పేపర్స్ కొనుగోలు చేసింది. అప్పటినుండి 2025 వరకు వెస్ట్ కోస్ట్ పేపర్స్ యాజమాన్యం కార్మికులకు వేతన ఒప్పందం చేయలేదు. 2018-19 నుంచి 2024-25 వరకూ మధ్యలో ఒక్క కోవిడ్ సంవత్సరం మినహాయించి అన్ని సంవత్సరాలు పరిశ్రమ పెద్ద లాభాల్లో నడిచింది. ఏటా కనీసం రూ.100 కోట్లు మొదలుకొని గరిష్టంగా రూ.550 కోట్ల వరకు నికర లాభాలు వచ్చాయి. అయినా యాజమాన్యం ఇన్ని లాభాలకు కారణమైన పర్మినెంట్, కాంట్రాక్ట్ కార్మికులకు వేతన ఒప్పందం చేయడానికి నిరాకరిస్తూ వస్తోంది. దీనికి తోడు యాజమాన్యంలో ఉన్న కొంతమంది ప్రతినిధులు ఒక కార్మిక నాయకుడు కలిసి పరంపర పేరుతో 115 ఉద్యోగాలను ఒక్కోటి రూ.12 లక్షల నుంచి రూ.22 లక్షలకు అమ్ముకొని జేబులు నింపుకున్నారు. యాజమాన్యం గతంలో కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కుల్ని చట్టబద్ధంగా వచ్చిన సౌకర్యాలను ఏకపక్షంగా తొలగిస్తూ వచ్చింది. యాజమాన్య నిరంకుశ వైఖరికి విసిగిపోయిన కార్మిక వర్గం అన్ని కార్మిక సంఘాలు ఏకమై 2024 ఏప్రిల్‌లో 22 రోజులు సమ్మె నిర్వహించారు. సమ్మె విరమణ సందర్భంలో గడిచిన కాలానికి వేతన ఒప్పందం చేయడానికి యాజమాన్యం రాతపూర్వకంగా అంగీకరించింది. కానీ సమ్మె విరమణ అనంతరం చర్చల పేరుతో కాలయాపన చేసి వేతన ఒప్పందాన్ని చేయలేదు. ఇంతటితో ఆగక పర్మినెంట్ కార్మికుల రిటైర్మెంట్ వయసు 60 ఏళ్లకు పెంపుదల చేస్తూ 2019లో అంగీకరించిన యాజమాన్యం ఇటీవల జూన్ 30 2025న ఒక కార్మికుని 58 ఏళ్లకుపే బలవంతంగా ఉద్యోగ విరమణ చేసింది. దీంతో కార్మికులు మెరుపు సమ్మెకు దిగారు. సిపిఎం చొరవతో మంత్రి కందుల దుర్గేష్ జోక్యం చేసుకుని కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు సమక్షంలో యాజమాన్యానికి కార్మిక సంఘాల నేతలకు మధ్య సమావేశం ఏర్పాటు చేశారు. అక్రమంగా పెట్టిన లాకౌట్ తీసేయడానికి 47 మందిని సస్పెండ్ చేసిన ఉత్తర్వులు ఉపసంహరించుకోవడానికి యాజమాన్యాన్ని అంగీకరింప చేశారు. దీంతోపాటు కార్మిక శాఖ ముఖ్య కార్యదర్శి సంయుక్త కార్యదర్శి సమక్షంలో యాజమాన్యానికి కార్మిక సంఘానికి మధ్య జూలై 16న విజయవాడలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

కార్మికుల పక్షాన నిలబడిన సిపిఎం

అధికారంలో వైసిపి ఉన్న సమయంలోనూ, ఇప్పుడు కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత సిపిఎం పేపర్ మిల్ కార్మికుల పక్షాన పోరాటశక్తిగా నిలిచింది. పరిశ్రమలో ఉన్న అన్ని కార్మిక సంఘాలనూ ఏకతాటిపైకి తీసుకువచ్చి, యాజమాన్యం నిరంకుశ వైఖరిపై నిరంతర పోరాటం చేస్తోంది. కార్మిక హక్కుల విషయంలో రాజీ లేని ధోరణి చూపుతోంది.

టిడిపి, వైసిపి పరస్పర ఆరోపణలు

టిఎన్‌టియుసి నాయకుడు ప్రవీణ్ చౌదరి, యాజమాన్యంతో కుమ్మక్కై ఉద్యోగాలు అమ్ముకున్నారన్న ఆరోపణలు తీవ్రంగా వినిపించాయి. కాంట్రాక్టు కార్మికుల భవిష్యత్‌ను ఫణంగా పెట్టి ఉద్యోగాలు అమ్ముకుని కోట్లు సంపాదించారని పెద్ద ఎత్తున చర్చ సాగిన నేపథ్యంలో ఆయనా తరువాత వైసిపిలో చేశారు. ప్రస్తుత పేపర్ మిల్ కార్మికుల దుస్థితికి వైసిపి కారణం అని కాదు టిడిపినే కారణం అని ఆరోపించుకుంటున్నారు. ప్రవీణ్ చౌదరిని ఆనాడు టిడిపి బహిష్కరించలేదు. వైసిపిలో చేరిన తర్వాత టిడిపి నాయకులు విమర్శించలేదు. మరోపక్క టిడిపిలో ఉండగా అవినీతి ఆరోపణలు వచ్చిన వాడిని వైసిపి పార్టీ దర్జాగా చేర్చుకుంది.

రంగరాయ కళాశాలలో లైంగిక వేధింపులు

కాకినాడ జిల్లాలోని రంగరాయ కళాశాలలో ఫార్మసీ విద్యార్థినులపై ల్యాబ్ ఉద్యోగులు లైంగిక వేధింపులకు పాల్పడిన అంశం కలకలం రేపింది. నిందితులను అరెస్టు చేయాలని సర్వత్రా ఆందోళనలు చేపట్టడంతో ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుంది. మహిళా కమిషన్ సైతం కళాశాలలో విచారణ చేపట్టింది. నిందితులను సస్పెండ్ చేయడంతో పాటు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

స్మార్ట్ మీటర్లపై ఆందోళన

స్మార్ట్ మీటర్ల ఏర్పాటుపై ప్రజల్లో సర్వత్రా ఆందోళన నెలకొంది. సిపిఎం ఆధ్వర్యాన పలుచోట్ల కరపత్రాలు పంచుతూ ఆందోళన చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ కూడా స్మార్ట్ మీటర్ల ఏర్పాటుపై ఆందోళనలు చేపట్టింది. టిడిపి ప్రతిపక్షంలో ఉండగా స్మార్ట్‌మీటర్లు బిగిస్తే పగులగొట్టాని పిలుపు ఇచ్చింది. నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్పొరేట్ కంపెనీలకు అదానీ, మోడీలకు దాసోహం అయ్యింది.

- స్వేచ్ఛా అరుణం

నేరాలు ఘోరాలు

గడ్డి మందు తాగిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గొల్లప్రోలు

గడ్డి మందు తాగిన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించడంతో శనివారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...ఈనెల 8వ తేదీన చేబ్రోలు గ్రామానికి చెందిన సారిపల్లి నాగేశ్వరరావు(30) కూలి పని చేస్తుంటాడు. ఇంటికి పట్టిన చెదను తొలగించడానికి గడ్డి మందు నీటిలో కలిపి బాటిల్లో వేసి కొట్టాడు. మిగిలిన మందును అదే బాటిల్లో పెట్టి కూలికి వెళ్లాడు. సాయంత్రం తిరిగి వచ్చిన నాగేశ్వరరావు మంచినీళ్ల అనుకుని పొరపాటున గడ్డి మందు కలిపిన బాటిల్లో నీటిని తాగాడు. దీంతో వాంతులు చేసుకోవడంతో అతని భార్య సారిపల్లి నాగలక్ష్మి పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించింది. అనంతరం మెరుగైన వైద్య నిమిత్తం కాకినాడ జిజిహెచ్‌కు తరలించి చికిత్స అందించారు. చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించి శనివారం తెల్లవారుజామున మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. దీనిపై గొల్లప్రోలు ఎస్ఐ ఎన్.రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

అన్నంపల్లి టోల్ గేటు వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ, ఒక యువకుడు మృతి చెందాడు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇవి.. ముమ్మిడివరం జాతీయ రహదారి 216పై అన్నంపల్లి టోల్‌గేట్‌కు సమీపంలోని లక్ష్మీదేవిలంక వద్ద శనివారం ముమ్మిడివరం నుంచి మురమళ్ల వెళుతున్న ఆటో ముందు వెళుతున్న ధాన్యం లోడు ట్రాక్టర్‌ను తప్పించి వేగంగా వెళ్లింది. ఈ సమయంలో యానాం వైపు నుంచి అమలాపురం వైపు మోటార్‌సైకిల్‌పై వస్తున్న తూర్పుగోదావరి జిల్లా దిగమర్రుకు చెందిన బొడ్డు రాంబాబు(24) వేగంగా వచ్చి ఆటోను ఢీ కొన్నాడు. దీంతో ఆటోలో ఉన్న మహిళ రోడ్డుపై పడిపోగా ధాన్యం లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ ఆమె మెడ భాగంపై నుంచి వెళ్లింది. ఈ ప్రమాదంలో మహిళ తల తెగిపడి అక్కడికక్కడే మృతి చెందింది. తీవ్రంగా గాయపడ్డ రాంబాబును హైవే అంబులెన్స్‌లో అమలాపురం ప్రయివేటు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. మహిళ ఆచూకీ తెలియాల్సి ఉంది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జ్వాలా సాగర్ తెలిపారు.

గోదావరిలో స్నానం చేస్తూ యువకుడు గల్లంతు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

తన స్నేహితులతో శనివారం వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి వచ్చి గోదావరిలో స్నానం చేస్తూ ఒక యువకుడు గల్లంతయ్యాడు. పోలీసులు వివరాలు ప్రకారం.. ఖమ్మం జిల్లా వేంసూరు మండలం లచ్చన్న గూడెం గ్రామానికి చెందిన పామర్తి సాయి దినేష్ సత్తుపల్లి వెస్ట్ మదర్ థెరిసా కాలేజీలో ఇంజినీరింగ్ చదువుతున్నాడు. శనివారం తన స్నేహితులతో వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చి గౌతమి గోదావరి నదిలో స్నానానికి దిగారు. గౌతమీ నది ఉదతంగా ప్రవహించడంతో నీటి వరవడికి సాయి దినేష్ స్నానం చేస్తుండగా ప్రమాదవశాస్తు మునిగి గల్లంతయ్యాడు. అయితే అతని తోటి స్నేహితులు సురక్షితంగా బయటపడ్డారు. విషయం తెలుసుకున్న పోలీసులు స్థానికులు గాలింపు చర్యలు చేపట్టారు. నదిలో నీటి ఉధృతి ఎక్కువగా ఉండటంతో సాయి దినేష్ ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో ఎన్‌డిఆర్ఎఫ్ బలగాలు, పోలీసులు సాయి దినేష్ కోసం గాలిస్తున్నారు.

గంజాయి విక్రయిస్తున్న నలుగురి అరెస్టు

ప్రజాశక్తి - మామిడికుదురు

నగరంలో గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు శనివారం పోలీసులు దాడి చేశారు. మాజీ ఎంఎల్ఎ నీతిపూడి గణపతి రావు సమాధి వద్ద నలుగురు యువకులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 950 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ ఎ.చైతన్యకుమార్ తెలిపారు. ఈ కేసులో యానాంకు చెందిన కనపర్తి వెంకట దుర్గ, పెద్దిరెడ్డి గోవిందరాజు, పల్లం గ్రామానికి చెందిన పెమ్మాడి నాగూర్, పుచ్చల్లంకకు చెందిన ఎన్నాబత్తుల వెంకట్ ను అరెస్టు చేశామన్నారు. వీరిని రిమాండ్ కొరకు రాజోలు కోర్టుకు తరలించామని చెప్పారు.

చిన్నారిపై బాలుడు అత్యాచారం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ఎస్.యానాంలో ఏడేళ్ల చిన్నారిపై పక్కింటికి చెందిన బాలుడు అత్యాచారానికి పాల్పడిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనికి సంబంధించిన వివరాలను ఎస్ఐ సిహెచ్.రాజేష్ శనివారం విలేకరులకు తెలిపారు. ఎస్.యానంలో రెండు రోజుల క్రితం తన ఏడేళ్ల కుమార్తెపై పక్కింటి బాలుడు అత్యాచారం చేసినట్టు శుక్రవారం రాత్రి బాలిక తల్లి తమకు ఫిర్యాదు చేసిందన్నారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శనివారం సంఘటన స్థలానికి అమలాపురం డిఎస్‌పి, టిఎస్ఆర్‌కె.ప్రసాద్, అమలాపురం రూరల్ సిఐ డి.ప్రశాంత్ కుమార్ వెళ్లి దర్యాప్తు జరిపామన్నారు. అత్యాచారానికి గురైన బాలిక వైద్య పరీక్షల నిమిత్తం అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించినట్టు ఎస్ఐ, రాజేష్ తెలిపారు.

సారా బట్టీలపై ఎక్సైజ్ అధికారుల దాడులు

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలోని పలు గ్రామాల్లో సారా బట్టీలపై ఎక్సైజ్ అధికారులు శనివారం విస్తత దాడులు నిర్వహించారు. సుమారు 36 మంది సిబ్బందితో మండలంలోని కరగపాడు, బుచ్చిపాలెం, రేగులగుంట, గుడ్డిగూడెంలో విస్తత దాడులు నిర్వహించారు. ఈ దాడులలో కరగపాడు పరిధిలో సుమారు 400 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి కేసు నమోదు చేసినట్టు వారు తెలిపారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

ప్రజాశక్తి - రాజానగరం

తూర్పు గానుగూడెం బస్టాండ్‌లో ఒడిషా రాష్ట్రం కాశీనగర్‌కు చెందిన రొక్క గిరిధర్ (35) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ప్యాంట్ జేబులో ఉన్న ఆధార్ కార్డు ఆధారంగా గుర్తించినట్టు సిఐ ప్రసన్న వీరయ్య గౌడ్ తెలిపారు. విఆర్ఒ ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు.

ఇద్దరిపై సస్పెన్షన్ వేటు

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి - సామర్లకోట

ఒకే ఆధార్ కార్డుకు 40, 50, 60 చివరకు 179 మీటర్లను అనుసంధానం చేసిన ఉదంతంపై విద్యుత్ శాఖ ఎఇపై బదిలీవేటు పడగా, మరో ఇద్దరు సిబ్బంది సస్పెండ్ అయ్యారు. 'ఒకే ఆధార్‌కు 179 విద్యుత్ సర్వీసులు' శీర్షికతో శనివారం ప్రజాశక్తిలో వచ్చిన కథనంపై విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించారు. పట్టణ పరిధిలో ఒక ఆధార్‌కు 40 విద్యుత్ మీటర్ల అనుసంధానం, తాజాగా మరో మహిళ ఆధార్‌కు 179 విద్యుత్ మీటర్లు అనుసంధానం అవ్వడంతో తల్లికి వందనం పథకం ఇద్దరు మహిళలకు దక్కకపోయిన విషయం తెలిసిందే. మానవ హక్కుల సంఘం బాధితుల పక్షాన ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసింది. ఆ ఫిర్యాదుపై ఎఇ రమేష్‌కుమార్‌ను అమలాపురం బదిలీ చేశారు. శనివారం ప్రజాశక్తిలో వచ్చిన కథనంపై లైన్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్, లైన్‌మేన్ వెంకటేశ్వరరావులను సస్పెండ్ చేస్తూ శనివారం సిఎండి కార్యాలయం నుంచి ఆదేశాలు అందినట్లు ఎడి కిరణ్ వెల్లడించారు.

గురుకుల పాఠశాల ప్రిన్సిపల్‌గా లలితకుమారి

ప్రజాశక్తి - జగ్గంపేట

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల బాలికల వసతి గృహ పాఠశాల ప్రిన్సిపల్‌గా జివి.లలితకుమారి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ప్రిన్సిపల్‌గా పనిచేసిన రాజకుమారి చొల్లంగి బదిలీ కావడంతో ఆమె స్థానంలో రాజమహేంద్రవరం గురుకుల పాఠశాల ప్రిన్సిపల్‌గా పనిచేసిన లలితకుమారి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఆమెకు ఉపాధ్యాయులు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా లలితకుమారి మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, వారి ఉన్నతికి కృషి చేస్తానని అన్నారు.

కూటమి పాలనలో అందరకీ అన్యాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు అన్యాయం జరుగుతుందని వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దవులూరి దొరబాబు అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ సెంటర్లోని అంబేద్కర్ భవనంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ అధ్యక్షతన పట్టణ వైసిపి విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో అన్ని వర్గాలకు ఏదో ఒక సంక్షేమ పథకం అమలు జరిగిందన్నారు. స్థానిక వ్యాపారాలన్నీ కళకళలాడేవన్నారు. వైసిపికి మంచి రోజులు రానున్నాయని, వైసిపి పట్ల ప్రజల్లో అభిమానం రోజు రోజుకు పెరుగుతుందన్నారు. కార్యకర్తలందరినీ కలుపుకుని ప్రజలతో మెరుగైన సంబంధాలను కొనసాగించాలన్నారు. ఆప్కో మాజీ డైరెక్టర్ ముప్పన వీర్రాజు మాట్లాడుతూ జనతా వస్త్ర పథకం ద్వారా ఎన్‌టిఆర్, చేనేతల రుణమాఫీ ద్వారా వైఎస్ఆర్, సంక్షేమ పథకాల అమలు ద్వారా జగన్ ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసిమంగతాయారు, మాజీ వైస్ ఛైర్మన్ త్సలికి సత్య భాస్కరరావు, వైసిపి పట్టణ అధ్యక్షులు కాపుగంటి కామేశ్వరరావు, ఆవాల లక్ష్మీనారాయణ, వీర విష్ణు చక్రం, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో తనిఖీలు

ప్రజాశక్తి - పెద్దాపురం

పట్టణ, మండల పరిధిలోని సంక్షేమ వసతి గృహాలను శనివారం తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి తనిఖీలు నిర్వహించారు. ఆయా వసతి గృహాల్లో విద్యార్థులతో మాట్లాడి వారికి కల్పిస్తున్న భోజనం, వసతి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుధా కాలనీలోని బిసి కాలేజీ బాలికల హాస్టల్‌ను ఆర్‌డిఒ శ్రీరమణి ఆధ్వర్యంలో అధికారులు తనిఖీలు నిర్వహించి ఉన్నతాధికారులకు పంపించిన నివేదిక మేరకు వసతి గృహ సంక్షేమ అధికారి విశాలాక్షిని తప్పించారని తెలిపారు. ఈ వసతి గృహ ఇన్‌ఛార్జ్‌గా రామారావుపేటలోని బిసి బాలికల సంక్షేమ అధికారి శ్రీవల్లికి అప్పగించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒలు సత్యకిరణ్, సునీత పాల్గొన్నారు.

వృద్ధాశ్రమాన్ని సందర్శించిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

ప్రజాశక్తి - కాకినాడ

మండలంలోని రాయుడుపాలెంలో ఉన్న రోటరీ ఆశ్రయ వృద్ధాశ్రమాన్ని ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు చేసి వృద్ధులను ఆనందపర్చారు. వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఆశ్రమాన్ని సందర్శించిన వాలంటీర్లను ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు, అధ్యాపకులు వాలంటీర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు టి.తేజేశ్వరరావు, డి.అశ్విని పాల్గొన్నారు.

రీజెన్సీలో అంతర్జాతీయ చెస్ దినోత్సవం

ప్రజాశక్తి - యానాం

స్థానిక రీజెన్సీ పబ్లిక్ హైస్కూల్లో అంతర్జాతీయ చెస్ దినోత్సవ వేడుకలు పాఠశాల హెచ్ఎం టివిఎస్ఎస్-ఎస్‌వి.ప్రసాదరావు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ విద్యార్థులు చెస్ ఆడటం ద్వారా మేధాశక్తి పెరిగి, మానసికంగా దృఢంగా ఉంటారన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు బి.శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆదాయం పెంపుపై దృష్టి

ప్రజాశక్తి - సామర్లకోట

రీజియన్ పరిధిలో కార్పొరేషన్‌లు, మున్సిపాలిటీల్లో ఆదాయాన్ని పెంపుదల చేసేందుకు అధికారులు దృష్టి సారించాలని మున్సిపల్ రీజనల్ డైరెక్టర్ నాగ నరసింహారావు ఆదేశించారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జిల్లా పరిధిలోని మున్సిపాలిటీలకు చెందిన అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. అనంతరం ఆర్‌డి మీడియా సమావేశంలో మాట్లాడారు. రీజియన్ పరిధిలో ఏడు జిల్లాలు ఉండగా ప్రతినెల ప్రతి జిల్లాలో రివ్యూ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పారిశుధ్యం, లైటింగ్, తాగునీరు వంటి సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకుంటారని అన్నారు. ఎటువంటి సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రెవెన్యూ విభాగం ప్రత్యేక దృష్టితో పని చేయాలన్నారు. వీధి విక్రయ వ్యాపారస్తులపై ప్రణాళికతో కూడిన కార్యక్రమాలు చేపడుతూ లైసెన్సులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పన్నులు వసూలపై సిబ్బంది అప్రమత్తంగా పని చేయాలన్నారు. అక్రమ లేఔట్‌లు, అక్రమ కట్టడాలపై ఛార్జ్ సీటు ఓపెన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మున్సిపాలిటీల కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పేద విద్యార్థికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - తాళ్ళరేవు

ఆర్థిక ఇబ్బందులతో ఇబ్బంది పడుతున్న పేద విద్యార్థికి మాజీ సర్పంచ్ కుడుపూడి శివన్నారాయణ ఆర్థిక సాయం అందించారు. కోరంగి పంచాయతీ సీతారామపురం గ్రామానికి చెందిన మారిశెట్టి సౌమ్య కాకినాడలో ఓ ప్రయివేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతుంది. తండ్రి చనిపోవడంతో ఆర్థిక ఇబ్బందులు వల్ల చదువు కొనసాగించలేని పరిస్థితి తెలుసుకుని శివన్నారాయణ తన మిత్ర బృందంతో శనివారం సౌమ్య నివాసానికి వెళ్లి ఆమె తల్లి సరస్వతీ దేవికి రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వాసంశెట్టి శ్రీనివాస్, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

వికలాంగ విద్యార్థులకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి - పిఠాపురం

స్థానిక రాజీవ్ గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం ది పిఠాపురం క్లాత్ అండ్ రెడిమేడ్ వర్తక సంఘం ఆధ్వర్యంలో 62 మంది వికలాంగ విద్యార్థులకు దుస్తులు పంపిణీ జరిగింది. అసోసియేషన్ అధ్యక్షులు బొజ్జ మాణిక్యాలరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ చేతుల మీదుగా వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసోసియేషన్ తరపున వికలాంగులకు దుస్తులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, అసోసియేషన్ సభ్యులు శ్రీరామచంద్రమూర్తి, పోలారావు, రెడ్డి,వెంకటరమణ, మాధవ పాల్గొన్నారు

రోప్ వేపై రాకపోకలు బంద్

ప్రజాశక్తి - తాళ్ళరేవు

మండలంలోని కోరంగి పంచాయతీ పాతకోరంగికి వెళ్లే రోప్ వేపై రాకపోకలు నిలిపివేశారు. శనివారం నిర్వహించిన గ్రామ సభలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పంచాయతీ కార్యదర్శి విజెవి.రమణ తెలిపారు. 24 ఏళ్ల క్రితం ఆత్రేయ గోదావరి పాయపై కట్టిన ఈ వంతెన శిధిలావస్థకు చేరడంతో స్థానిక నాయకులు ఎంపి హరీషమాధుర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన ఇంజనీరింగ్ అధికారులతో పూర్తి స్థాయి మరమ్మతులకు అంచనాలు వేయించి రూ.43 లక్షలు నిధులు మంజూరు చేయించారు. మొదట విడతగా రూ.20 లక్షలతో టెండర్లు ఖరారు చేశారు. పనులు ఆలస్యం కావడంతో వంతెన పరిస్థితిని ఇటీవల జెఎన్‌టియుకె ఇంజనీర్లు పరిశీలించారు. వంతెనపై ప్రయాణం ప్రమాదకరమని, వెంటనే రాకపోకలు బంద్ చేసి మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ఈ నేపథ్యంలో గ్రామంలో సర్పంచ్ పెయ్యల మంగేష్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. రాకపోకలు బంద్ చేయడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడతారని దానికి ప్రత్యామ్నాయం చూపాలని కొందరు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. విద్యార్థుల కోసం పంచాయతీ నిధులతో ఆటోలు ఏర్పాటు చేయాలని ఎంపిటిసి సభ్యురాలు పోతుల రత్నకుమారి కోరారు. పంచాయతీకి ఆ పరిస్థితి లేదని కార్యదర్శి బదులిచ్చారు. వంతెన మరమ్మతులు పూర్తయ్యే వరకు రాకపోకలకు ప్రత్యామ్నాయం చూసుకోవాలని ప్రజలను కోరారు. నేటి నుంచే రాకపోకలు నిలుపుదల చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ సభలో శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ టేకుమూడి లక్ష్మణరావు, నాయకులు పొన్నమండ రామలక్ష్మి, వాడ్రేవు వీరబాబు, కోడూరి ఆదినారాయణ చౌదరి, జవ్వాది తాతాజీ, వెంటపల్లి ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

త్రిసభ్య కమిటీల ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - కరప

మండలంలోని మూడు త్రీ సభ్య కమిటీలు బాధ్యతలు స్వీకరించాయి. శనివారం వేములవాడ, కూరాడ, కరప సహకార సంఘ భవనాల్లో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎంఎల్ఎ పంతం నానాజీ పాల్గొన్నారు. వేములవాడ సొసైటీ అధ్యక్షులుగా దూడల నారాయుడు, సభ్యులుగా యు.సత్యనారాయణ, నక్కా సత్యనారాయణ, కరప సొసైటీ అధ్యక్షుడుగా సైనవరపు భవానీశంకర్, సభ్యులుగా చోడిశెట్టి సత్యనారాయణ, అడపా శ్రీను, కూరాడ సొసైటీ అధ్యక్షుడుగా వెలుగుబంటి సూర్యనారాయణ, సభ్యులుగా ఆర్.నూకరాజు, నున్న నాగేశ్వరరావు ప్రమాణస్వీకారం చేశారు. ప్రమాణస్వీకార కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ ముద్రగడ రమేష్, నాయకులు పాట్నీడి విష్ణుమూర్తి, భోగిరెడ్డి కొండబాబు, బండారు మురళి, భోగిరెడ్డి గంగాధర్, నీటి సంఘం అధ్యక్షులు పి.గంగాసత్యనారాయణ, నున్న గణేష్‌నాయుడు, యాళ్ల పండు పాల్గొన్నారు.

ఆన్‌కాల్ డ్యూటీ ఉత్తర్వులపై అభ్యంతరం

ప్రజాశక్తి - పిఠాపురం

స్థానిక సిహెచ్‌సిలో వైద్య ఉద్యోగులకు ఆన్ కాల్ డ్యూటీ కోసం జారీ చేసిన ఉత్తర్వులను తక్షణమే రద్దు చేయాలని ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఎపిజిఇఎ) నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ఎపిజిఇఎ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు పి.గిరిప్రసాద్‌వర్మ నాయకత్వంలో సంఘం ప్రతినిధులు స్థానిక సిహెచ్‌సిలో వైద్యాధికారి డాక్టర్ సుజాతతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా పి.గిరిప్రసాద్‌వర్మ మాట్లాడుతూ వైద్య రంగంలోని ఉద్యోగులకు ప్రజాస్వామ్య హక్కులు లేవా అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పి.రవికుమార్, కె.వెంకటేశ్వరరావు, ట్రేడ్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, KONALA ADILAXMI, W/o Konala Ramareddy previously called **KONALA LAXMI,** Resident of No. 1-108/1, Main Road, Panchayati board veedhi, Ramavaram, East Godavari - 533264, now changed my name from **KONALA LAXMI** to **KONALA ADILAXMI.** Hence forth I will be called as **KONALA ADILAXMI** for all purpose.

పాస్ పోర్టు పోయినది

కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం రౌతులపూడి గ్రామానికి చెందిన బోడపాటి లక్ష్మి w/o. అర్జునుడు (late లేటు) గార్కి చెందిన ఒరిజినల్ పాస్‌పోర్టు **నెం. S6411988** ఏప్రియల్ నెలల్లో **9-4-2025** తేదిన హౌస్ మార్పు చేస్తున్నపుడు నాయొక్క పాస్ పోర్టు మిస్ అయినది. ఎవ్వరికైనా దొరికిన యెడల ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

బోడపాటి లక్ష్మి
w/o. అర్జునుడు(లేటు), D.No.9-273/3
రౌతులపూడి, రౌతులపూడి మండలం,
కాకినాడ జిల్లా, సెల్:8555002665

పేరు మార్పు

తూర్పు గోదావరి జిల్లా, గోపాలపురం మండలం, జగన్నాథపురం గ్రామం, డోర్‌నెం.2-43కి చెందిన **పోసిన జేజి వరప్రసాద్** అను నేను మరియు నా తండ్రి గారు **పోసిన సత్యన్నారాయణ వరప్రసాద్** మా యొక్క పేర్లు మార్పు చేయ వలసినదిగా కోరుచున్నాము. ఇంతకుముందు మా పాత పేర్లు **పోసిన జీజీ వరప్రసాద్,** తండ్రి **పోసిన సత్యనారాయణ**గా ఉన్న పేర్లను క్రొత్త పేర్లు పోసిన **జేజి వరప్రసాద్,** తండ్రి **పోసిన సత్యన్నారాయణ వరప్రసాద్**గా మార్చ వలసిందిగా కోరుచున్నాము.

పోసిన జేజి వరప్రసాద్, S/o.పోసిన సత్యన్నారాయణ వరప్రసాద్, జగన్నాథపురం,
గోపాలపురం మండలం, తూ.గో.జిల్లా.
సెల్: 9618123479

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు : కాకినాడ
I.A.No.1453/2024; O.S.No.69/2017
Between:
చింతకాయల సావిత్రి, వగైరా
...పిటీషనర్లు / ప్లయింటిఫ్స్
మరియు
దోమానారాయణ, వగైరాలు
...రెస్పాండెంట్లు / డిఫెన్‌డెంట్లు
R_5 : **దోమా కన్నారావు,**
S/o. లేటు నారాయణ
కూలీ, గిరియమ్‌పేట, యానాం.
R_6 : **దోమా శివరామ శ్రీనివాస్,**
S/o.లేటు నారాయణ, ఆటో డ్రైవర్,
గిరియమ్‌పేట, యానాం.

పైన తెలిపిన I.A.No.1453/2024 లో మిమ్మల్ని వారసులుగా చేర్చమనే పిటీషన్‌లో మీరు 5,6వ రెస్పాండెంట్లు అయ్యివున్నారు. శ్రీ కోర్టు వారి ద్వారా మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. పైన తెలిపిన పిటీషన్ **ది. 31-07-2025 సం॥** తేదీన వాయిదా అయ్యివున్నది. కావున పై తేదీన పైన తెలిపిన కోర్టులో మీరు హాజరై ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని యెడల పైన తెలిపిన పిటీషన్ మీ పరోక్షమున తీర్మానము చేయుబడుననియు ఇందుమూలముగా తెలియపరచడమైనది.

|| By Court Order ||
కాకర వెంకటేశ్వరరావు, అడ్వకేట్
#12-1-40, జవహర్ వీధి, కాకినాడ.
Ph: 0884-2367503, Cell: 9848314081

IN THE COURT OF THE III ADDL. SENIOR CIVIL JUDGE, KAKINADA
O.S.No.70 / 2023
Between:
Marthi Kamakshi Rama ...Plaintiff
and
Jayanthi Lakshmi Narasimha Murthy & others ...Defendants
Defendants:
D1: Jayanthi Lakshmi Narasimha Murthy, S/o. (Late) Venkata Ramana Murthy, Hindu, Employee, D.No.4-1-30/13, Hegdevari Street, Opp. to Municipal Park, Amalapuram, Dr. B.R. Ambedkar Konaseema District.
D3: Jayanthi Rajeswari, W/o. (Late) Venkata Ramana Murthy, Hindu, Employee, D.No.4-1-30/13, Hegdevari Street, Opp. to Municipal Park, Amalapuram, Dr. B.R. Ambedkar Konaseema District.

పై నెంబరు దావాలో 1వ మరియు 3వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హజరు నిమిత్తం ది.**01-08-2025** తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
బోయనపల్లి రాధాకృష్ణ
A.అనిల్‌కుమార్ రాజా
అడ్వకేట్స్, డో.నెం.6-1-9, జవహార్ వీధి
కాకినాడ, కాకినాడ జిల్లా, సెల్: 9440323951

PUBLIC NOTICE

Client PILLI LAKSHMI, W/o. Pattabhi, R/o. Polamuru, Anaparthi Mandal, E.G.Dist., on dt. 15-7-2025 at about 11.00 A.M. while he was going to attend the State Bank of India, Anaparthi Branch from his house Polamuru by Bus along with his **original Regd. Sale deed dt. 16-2-1989 (Doct. No. 286 of 1989 SRO, Ramachandrapuram)** relating to his House site of an extent of 175-5 sq.yds in R.S. No. 17/ and when she reached Anaparthi State Bank, she found missing the **document no. 286/1989** from her Bag. If anybody trace out the document they may hand over the document to my client Pilli Lakshmi or to the undersigned.

MYLAVARAPU SRIMANNARAYANA MURTY
Advocate, 19-4-24,
Kambala Cheruvu
Rajahmundry Rajahmundry
DT.19-7-2025 Cell: 98662 79439

కోర్టు సమన్లు

మహారాజశ్రీ ప్రత్తిపాడు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No.210/2022
సారిక మరిడయ్య ...వాది
మరియు
సారిక సత్తిబాబు వగైరాలు ...ప్రతివాదులు
7వ ప్రతివాది:
సారిక సురేష్, S/o. (లేటు) వీరబ్బాయి,
పేరవరం, ఏలేశ్వరం మండలం.

కోర్టు వారి ఆర్డరుపై తెలియచేయునది ఏమనగా, పై నెంబరు దావాలో మీ హాజరు నిమిత్తమై సమన్లు పంపుతుండగా మీరు అందుకోకుండా ఉన్నందున, యిందుమూలంగా తెలియచేయునదేమనగా పై నెంబరు పిటీషను వాయిదా **ది. 25-07-2025న** ఉన్నందున, సదరు తేదీన పై కోర్టువారి ఎదుట మీరు **ఉదయం గం. 10-30 ని॥లకు** స్వయంగా కాని, అడ్వకేట్ ద్వారా గాని హాజరు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని గ్రహించగలరు.

కొత్త మాణిక్యాలరావు,
న్యాయవాది, పిఠాపురం,
కొల్లా వీర్రాజు,
పిఠాపురం.
ది.19-07-2025 న్యాయవాది. ప్రత్తిపాడు

మహారాజశ్రీ 3వ అదనపు జిల్లా జడ్జి, కాకినాడ వారి కోర్టులో
ARB E.P. 262 of 2025 in ARBITRATION CASE No.104 of 2023
Between:
M/s. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
(పూర్వం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్) తరపున సీనియర్ బిజినెస్ మేనేజర్ మరియు పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్ వెంకట రమణ కె,
శ్రీ బాల ఈఎన్‌టి హాస్పిటల్ ఎదురుగా, దంటు వారి వీధి, కాకినాడ జె.సి.జె.సి. లిమిట్స్ ...**డి.హెచ్.ఆర్**
మరియు
1. **పారుపూడి సుజాత, తండ్రి: సుబ్బారావు, 34 సం॥లు, బిజినెస్, డోర్ నెం.2-311/1, వినాయక వీధి, చీడిగ, కాకినాడ రూరల్, కాకినాడ జిల్లా**
2. **గరిమెళ్ళ వెంకట సత్య సూర్య రామ**
3. **పారుపూడి బాపూ రావు ....రెస్పాండెంట్స్/జె.డి.ఆర్స్**

పై నెంబరు గల ఆర్బిట్రేషన్ అవార్డ్ తాలూకు సొమ్మును వసూలు ఇప్పించవలసిందిగా కోరుతూ డి.హెచ్.ఆర్. దాఖలు చేసిన ఇ.పి.లో కోర్టు వారి ఆర్డరు ప్రకారం 1,2,3 వ జె.డి.ఆర్./ప్రతివాదికి మహారాజశ్రీ పైన తెలిపిన కోర్టు వారు ఆర్డర్ 21 Rule 54 C.P.C ప్రకారం 1వ జె.డి.ఆర్.కు దిగువ షెడ్యూలు ఆస్థి జప్తు నోటీసులు ఆర్డరు చేసియున్నారు. పై నెంబరు ఇ.పి. ది. **21-07-2025** తేదీన వాయిదా అయి ఉన్నది. కావున మీరు పై తేదీన పైన తెలిపిన కోర్టులో ఉదయం 10.30 ని॥లకు హాజరై ఆక్షేపణలు తెలియ పరచుకొనవలెను. లేని ఎడల పై ఇ.పి. తమ పరోక్షమున తీర్మానము చేయబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

PETITION SCHEDULE PROPERTY OF THE JDR-1 (Parupudi Sujatha)
A-Schedule property Situated at Survey No: 1317 extent of 58.2 Sq. Yards Situate at house No:10-4-11, Ramarao Peta Area-1, Kakinada Urban, Kakinada SRO, East Godavari Dist., is bounded by
East: 28.0 Ft., D.No: 10-5-52/1: Anand Nilayam **South:** 25 Ft., 40 Ft., wide joint Way Site beyond that D.No: 10-4-11 Apartment **West:** 48.00 Ft. site of regain Veera Swamy **North:** 25 Ft. compound wall of TV Rao
The above bounded 58.32 Sq. Yards site along with RCC Building With all easement rights There of.

గొలకోటి విశ్వేశ్వర దేశి, అడ్వకేట్,
డోర్ నెం.3-17-48/9ఏ,
కాకినాడ సంజీవరావునగర్, గొడారిగుంట,
ది.19-07-2025 కాకినాడ, సెల్: 94402 62977

IN THE COURT OF TGHE A.P. CO-OPERATIVE TRIBUNAL AT VIJAYAWADA
O.A. No. 02/2023
Between :
Modepalli Naga Brahma Chary, S/o Late Subba Rao, R/o Kothapet Centre, Main Road, Pothavaram Village, Nallajarla Mandal, East Godavari District ... Appellant
AND
R3 : The Pothavaram Co-Operative Building Society Ltd., No.E 1379, Pothavaram Village, Nallajarla Mandal, East godavari District. .... Respondent

పై నెంబరు గల ఓ.ఏలో అప్పిలెంట్, రెస్పాండెంటు అయినటువంటి మీపై పై కోర్టులో అప్పీలు వేసివున్నారు. సదరు శ్రీ కోర్టువారు ఎన్నిసమన్లు పంపిననూ అందుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు పేపరు పబ్లికేషన్‌కు ఉత్తర్వులు జారీ చేసివున్నారు. కావున మీరు ది. 18-8-2025వ తేదీన ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, లేదా ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై ఏమైనా ఆక్షేపణలున్న యెడల తెలుపుకొన గలరు. లేనిచో పై నెంబరుగల అప్పీలును మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడ మైనది.

వాయిదాతేది : 18-8-2025

M. Parameswara Rao, B.Com., LL.B.,
Advocate,
D.No. 31-15-11, Katurivari Street,
Machavaram Down,
Vijayawada - 520 004.
Cell : 9390606066

పత్రికా ప్రకటన

మా క్లయింటు కాకినాడ జిల్లా, పెద్దాపురం వాస్తవ్యులు యినుమర్తి సత్యనారాయణ గారి కుమారుడు యినుమర్తి వీరభద్రరావు గారి సంజాయిషీపై తెలియజేయునది ఏమనగా,

మా క్లయింటు అయిన శ్రీ యినుమర్తి వీరభద్రరావు గారు ది. 14-7-2025వ తేదీన పెద్దాపురం మెయిన్‌రోడ్‌లో వారి యొక్క ఆస్తి యొక్క దస్తావేజు ది. 25-6-2007, Doc. No. 1427/2007, జిరాక్స్ నిమిత్తం తీసుకొని వెళ్లగా పడిపోయినది. సదరు ఆస్తి వారు ది. 25-6-2007వ తేదీన గుణ్ణం రంగారావు గారు వగైరాల వలన క్రియం పొందియున్నారు. అది ఎవరికి అయిన దొరికినచో మా క్లయింటుకు గాని, నాకు గాని అందజేయవలెను.

__*షెడ్యూలు:*__ తూర్పుగోదావరి జిల్లా, పెద్దాపురం మండలం, పెద్దాపురం సబు డి., పెద్దాపురం మున్సిపాలిటీకి చెందిన పెద్దాపురం తాలూకు వార్డు నెం.3, డోరు నెం. 4-1-21 గల యింటికి చేరియున్న జిరాయితీ మెర్క టి.ఎస్. నెం. 1-1-6/1, పూరా య. 4.02 సెంట్లులో మధ్య గల ఖాళీ నివేశ్న స్థలమునకు హద్దులు.

తూర్పు: అ. 60లు శ్రీకాకోళపు శ్రీనివాసరావు గారి స్థలం. **దక్షిణం:** అ. 33లు యిరవై అడుగుల వెడల్పు గల రోడ్డు. **పడమర:** అ. 60లు దర్శిపూడి వెంకట సుబ్బారావు గార్కి విక్రయించిన స్థలం. **ఉత్తరం:** అ. 33లు మలిపెద్ది సత్యలక్ష్మి గార్కి విక్రయించిన స్థలం.

ఈ హద్దుల మధ్య 220 చ॥గ॥ లేక 183.94 చ॥మీ॥ స్థలం.

__*మా క్లయింటు నెం. 9247233313*__

పి.మృత్యుంజయరావు, అడ్వకేటు
పెద్దాపురం, సెల్: 9848113611